క్లుప్తంగా

పీఎఫ్ ఖాతాలను తెరిపించండి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేసి స్థానిక సంస్థలు, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో విలీనమైన వివిధ క్యాడర్ల ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ ఖాతాలు తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహాంకు వినతిపత్రం అందజేశారు. పీఎఫ్ మినహాయింపు లేని ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలు నిలుపుదల కాకుండా చూడాలని కోరారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల నెలవారీ పదోన్నతుల ప్రక్రియను పునరుద్ధరించాలని, జనవరి నెల నుంచి జిల్లాలో కొందరు ఉపాధ్యాయుల పదవీతో వివిధ పాఠశాలల్లో ఏర్పడిన సబ్జెక్టు టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

పారిశుధ్య కార్మికులపై వేధింపులు ఆపాలి

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగర కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులపై వేధింపులు ఆపాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ కోరారు. యూనియన్ ఏలూరు నగర కార్యవర్గ సమావేశం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో వై.శివకుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు సరైన పనిముట్లు ఇవ్వడం లేదని, సెలవులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. సమావేశంలో దొడ్డిగర్ల నాగరాజు, అంతరాజు లీలా ప్రసాద్, కారే దాసు, సీహెచ్ మోజెస్, డి.రవీంద్ర, మిరియాల రాజు, గంట జానకిరామ్, కిలాడి వెంకన్న, పేడారి వంశీ, మాదుగుల జగదీష్, శరంశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



స్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్ పర్సన్

పెదపాడు : మండలంలోని సకల కొత్తపల్లి గ్రామంలో విఘ్నేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు దంపతులు పాల్గొని విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేపేని రంగారావు, వైకుంఠపు ధనంజయ్, గంపా వెంకటేశ్వరరావు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రద్దీగా ఉండే కొత్తబస్టాండ్ రోడ్డు నిర్మానుష్యంగా..

● భానుడి భగభగలు

మే నెల చివరిలో భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. రోహిణి కార్తె ప్రారంభంలో శాంతించిన భానుడు గత రెండు రోజుల నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలతో నిప్పులు కక్కుతున్నాడు. ఉదయం 8 గంటల నుండే వేడిగాలులు, ఉక్కబోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల పరిస్థితి ఊపిరాడని విధంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలు కూడా మధ్యాహ్నం 12 గంటలు దాటకముందే నిర్మానుష్యంగా మారుతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు. వేడి గాలల నుంచి రక్షణగా తలకు టవల్స్ కప్పుకుంటున్నారు. ఏలూరు నగరంలో గురువారం దర్శనమిచ్చిన పలు దృశ్యాలివీ.

– సాక్షి ఫొటో గ్రాఫర్ / ఏలూరు



ఎండలో వృద్ధురాలి అవస్థలు



తప్పనిసరి పరిస్థితుల్లో బయటకొస్తే ఇలా..

ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి

ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్ : ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలను అభివృద్ధి బాట పట్టించవచ్చని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఏలూరు రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలో 15 గ్రామ పంచాయతీల ప్రజలకు పని కల్పించడానికి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19.39 కోట్ల ప్రణాళికకు ఆమోదం తెలిపిందన్నారు. సరాసరి ఒక్కో గ్రామానికి రూ.1.30 కోట్లు వేతనాల రూపంలో వెచ్చిస్తుందని చెప్పారు. దీనికి తోడు కూలీల చేసిన పని దినాలకు అనుబంధంగా మెటీరియల్ కాంపోనెంట్ రూపంలో సుమారు మరో రూ.14 కోట్లు మంజూరు చేస్తుందని తెలిపారు. 2024 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన రెండు నెలల్లోనే 6,267 కుటుంబాలకు పని కల్పించి, వేతనాల రూపంలో రూ.4.34 కోట్లు ప్రభుత్వం అందించిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున వస్తున్న నిధులు సద్వినియోగం చేసుకుంటే గ్రామాల మౌలిక స్వరూపం మారిపోతుందని వివరించారు. గ్రామాల వారీగా చేపట్టాల్సిన పనులపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూరల్ గ్రామాల్లో సుమారు రూ.100 కోట్లకు పైగా ఉపాధి హామీ పథకం నిధులు ఖర్చు చేసిందని చెప్పారు. మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో సచివాలయాలు, ఆర్‌బీకే కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్, సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. కూలీలకు పని ప్రాంతాల్లో తాగునీరు, ఫస్ట్ ఎయిడ్, నీడ ఇచ్చేందుకు టెంట్లు ఏర్పాటుచేయాలని ఏపీఓ కిషోర్‌కు ఎంపీపీ సూచించారు. ఎంపీడీఓ బి.ప్రణవి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో కొత్త పనులకు ఆమోదం తెలపడం లేదని చెప్పారు. సమావేశంలో ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ పీడీ, మండల ప్రత్యేక అధికారిణి పద్మావతి, ఈవో పీఆర్డీ ఎం సరళకుమారి, పీఆర్ఏఈ కృష్ణమోహన్, మండల వ్యవసాయ అధికారిణి జీవనసంధ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు



హాజరైన అధికారులు, ఎంపీటీసీలు



తాగునీరు సరఫరాపై వివరణ ఇస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్

తాగునీటి సరఫరాపై శ్రద్ధ పెట్టండి

గ్రామాల్లో తాగునీరు సరఫరాపై అధికారులు శ్రద్ధ వహించాలని ఎంపీపీ సూచించారు. జాలిపూడి పంచాయతీలో పాడైపోయిన బోర్ బాగు చేయించాలన్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ స్పందిస్తూ మోటార్ బోరులో కూరుకుపోయిదని, దీని స్థానంలో కొత్త బోరు వేసుకోవాల్సి ఉందని చెప్పారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి హామీ

సమావేశంలో సభ్యుల సూచనల మేరకు మండలంలో మరుగుదొడ్లు లేని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీపీ హామీ ఇచ్చారు. కాంటూరు నిబంధనల పేరుతో కొల్లేరు గ్రామాల్లో ఉపాధి కూలీల పనులకు ఆటంకం కల్గించవద్దని డీఆర్వో అశోక్‌కుమార్‌కు సూచించారు.

వలంటీర్ల ద్వారా పింఛన్లు ఇప్పించాలి

ఏలూరు (టూటౌన్) : రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో వృద్ధులు, వితంతవులు, వికలాంగులకు బ్యాంకుల ద్వారా కాకుండా వలంటీర్లు లేదా సచివాలయం ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని బీకేఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు ఎన్నికల కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. మే ఒకటో తేదీ నుంచి బ్యాంకుల ద్వారా పింఛన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

ఏలూరు (టూటౌన్): సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక నరసింహారావుపేటలోని సంఘం జిల్లా కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా కార్యాలయం అల్లూరి సత్యనారాయణ భవనం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు సీహెచ్ సుందరయ్య, నగర ప్రధాన కార్యదర్శి వి.సాయిబాబులు మాట్లాడారు. సీఐటీయూ సాధించిన విజయాలను గుర్తుచేశారు. నాయకులు కె.విజయలక్ష్మి, బి.జగన్నాథరావు, వీవీఎస్ ప్రసాద్, మొహిద్దీన్, శ్రీనివాస్, అరుణ కుమారి, జె.గోపి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగారావు జయంతి

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పిల్లంగోళ్ల రంగారావు 73వ జయంతిని పిల్లంగోళ్ల రంగారావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఏడో డివిజన్ కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక పత్తేబాద సెంటర్లో భోజనం, వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ దిరిశాల వరప్రసాద్ మాట్లాడుతూ రంగారావు స్ఫూర్తితో ఆయన కుమార్తెలు శ్రీలక్ష్మి, శ్రీదేవి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీలక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి రంగారావు ఆశయాలను కొనసాగించడమే తమ జీవిత లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నెరుసు చిరంజీవి, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, కార్పొరేటర్ పోతర్లంక లక్ష్మణ్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు బీవీ కృష్ణారెడ్డి, నాయకులు పిల్లంగోళ్ల గిరి కుమారి, ఈడ్పుగంటి నవరాజు, యాదవ సంఘం నాయకులు ఉక్కుసూరి రమేష్, ఉక్కుసూరి పూర్ణ, బొట్ట కనకదుర్గ, కొల్లిపర భగవాన్, ఉక్కుసూరి గోపాలకృష్ణ, చిదరబోయిన శ్రీనివాస్, కిలారపు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు వస్త్రదానం చేస్తున్న రంగారావు కుటుంబ సభ్యులు

కాలుష్య నివారణలో భాగస్వాములు కావాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : వాతావరణ అసమతౌల్యానికి కారణమౌతున్న పర్యావరణ సమస్య పరిష్కారానికి విద్యార్థి స్థాయిలోనే బాలలను కాలుష్య నివారణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని హిందీ నికేతన్ అధ్యక్షుడు వి.వెంకట స్వామి అన్నారు. స్థానిక పవరుపేటలోని హిందీనికేతన్ వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీహెచ్ తాన్య నాగిక ప్రథమ, పి.సంవిత ద్వితీయ, పీఎస్ఎస్ నీలేష్ తృతీయ బహుమతులు, ఎం నెహర్‌సాయి, పి.వినోద్ ప్రోత్సాహక బహుమతులను అతిథుల నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ విద్యార్థులతో మొక్కలు నాటించడం, వాటి సంరక్షణ బాధ్యత అప్పగించడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించే దిశగా వారిలో చైతన్యం తీసుకురావడం వంటి చర్యల ద్వారా వారిలో పర్యావరణంపై అవగాహన తీసుకురావాలని సూచించారు. రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హిందీ నికేతన్ వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. మాతృదేవోభవ సంస్థ కార్యదర్శి కూచిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ చిత్రలేఖన పోటీల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక, ఆలోచనా శక్తి పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు అన్ని రకాల పోటీల్లో పాల్గొని పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. హిందీ నికేతన్ కార్యదర్శి పి.కవితా కుమారి మాట్లాడుతూ నగరంలో జాతీయ భాష హిందీని ప్రచారం చేయడానికి తమ సంస్థను స్థాపించామని చెప్పారు. తమ సంస్థ ద్వారా వేలాది మంది హిందీ పండిట్లు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారులుగా ఉన్నారని తెలిపారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన అతిథులు

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జేసీ



స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను పరిశీలిస్తున్న జేసీ

ఏలూరు (మెట్రో): దెందులూరు నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను జేసీ, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి గురువారం పరిశీలించారు. ఏలూరులోని సర్ సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులతో కలిసి తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను పరిశీలించారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్‌డ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలను, ఈవీఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిస్టర్‌లో సంతకం చేశారు. జిల్లా అదనపు ఎస్పీ స్వరూపరాణి, ఆర్డీఓ ఖాజావల్లి పాల్గొన్నారు.

ఖాతాల్లో తగిన నగదు ఉంచాలి

దెందులూరు: ప్రధాన మంత్రి ఇన్సూరెన్స్ స్కీమ్‌ల రెన్యూవల్‌కు ఖాతాదారులు తగిన నగదు లబ్ధిదారుల ఖాతాల్లో ఉండాలని దెందులూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ నాగార్జున అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రీమియం మొత్తం రూ.456, పీఎంఎస్‌బీవై రూ.20, బీఎంజేజేబీవై రూ.436, ఈ నెల 31 వరకు ఖాతాల్లో నగదు నిల్వ ఉంచాలని అన్నారు. ఖాతాలో నగదు లేకపోతే పాలసీలు చెల్లుబాటులో ఉండవని ఆయన పేర్కొన్నారు.

పన్నుల వసూలును ప్రైవేట్ ఏజన్సీకి అప్పగించవద్దు



మాట్లాడుతున్న సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్

ఏలూరు (టూటౌన్): ఏలూరు కార్పొరేషన్‌లో పన్నులు వసూలును ప్రైవేట్ ఏజన్సీకి అప్పగించాలనే నిర్ణయం ఉపసంహరించుకోవాలని సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ కోరారు. స్థానిక పవరుపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం కె.రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ఏలూరు నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్నుల వసూలు బాధ్యతను ప్రైవేటు ఏజన్సీలకు అప్పటిస్తున్నట్టు, మున్సిపల్ కమిషనర్ కూడా పన్నుల విధింపు, వసూళ్ల వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వచ్చాయని తెలిపారు. పన్నులు వసూలు చేయడానికి ఏలూరులో దాదాపు 80 సచివాలయాలు వాటిలో పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగులను వినియోగించుకోవచ్చని చెప్పారు. ప్రైవేటు ఏజన్సీలు సక్రమంగా పనిచేస్తాయనే నమ్మకం లేదని, మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయం పది శాతం ఏజన్సీకి పోతుందని చెప్పారు. సమావేశంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు వి.సాయిబాబు, బి.జగన్నాథం, వీవీఎస్ ప్రసాద్, జి.రవి కిషోర్, వైఎస్ కనకారావు, హైమా, ఎం.అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	27
ఏలూరు –బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	32
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	39
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	16.00	--
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	15

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్	21.45	4820	20
ఏలూరు – బీహెచ్ఈఎల్	21,.15	4822	25
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	21
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	15
ఏలూరు – బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	24
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	19
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	29
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	15
ఏలూరు – బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.20	98511	--
ఏలూరు – బీహెచ్ఈఎల్	21.10	98503	--
ఏలూరు – తిరుపతి	16.00	4830	30

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	36	అరటి కాయ (1)	05–07
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	96
వంకాయలు (కాంతులు)	32	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	40	ములక్కాడలు	04, 06
బెండకాయలు	40	కంద	68
పచ్చిమిర్చి	84	బీట్‌రూట్	36
కాకర కాయలు	54	కీరా దోస	52
బీరకాయలు	44	ఫ్రెంచ్‌బీన్స్	--
బీరకాయలు (పందిరి)	64	అల్లం	168
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	30
క్యారెట్	36–52	పాలకూర	15
దొండకాయలు	20	చుక్కకూర	12
బంగాళదుంపలు	34	తోటకూర	12
ఉల్లిపాయలు	30	గోంగూర	07
గోరుచిక్కుడు	56	పుదీనా	05
దోసకాయలు	30	బఠాణి	--
ఆనబకాయ (1)	15–20	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	15–20	చిలకడదుంప	44

దేశ పురోగతి యువతతోనే సాధ్యం



క్యాడెట్లకు బహుమతులు ప్రదానం చేస్తున్న కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సౌరబ్ ముఖర్జీ

పెదవేగి: దేశ పురోగతి యువతరంతోనే సాధ్యమని 19వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సౌరబ్ ముఖర్జీ అన్నారు. ఎంఆర్‌సీ కాలనీలోని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల 21న ప్రారంభమైన ఎన్‌సీసీ శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ముగింపు శిబిరంలో కాకినాడ గ్రూపునకు చెందిన పలు యూనిట్ల నుంచి మొత్తం 501 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరయ్యారు. శిబిరంలో భాగంగా క్యాడెట్లతో వెపన్ ఫైరింగ్, డ్రిల్‌తో పాటు ట్రాఫిక్ ర్యాలీ, హెచ్ఐవీ, ప్రకృతి, అటవీ సంరక్షణ, క్యాన్సర్, స్వచ్ఛభారత్, రక్తదానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ, ఐకమత్యం, సవాల్‌ను స్వీకరించే పోటీతత్వం, వ్యక్తిత్వ వికాసం, ప్రేమాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి క్యాడెట్లలో జాతీయ సమైక్యత, సేవాభావం సమాజంపై బాధ్యత పెంపొందించుకోవాలని కల్నల్ సౌరబ్ ముఖర్జీ సూచించారు. అధికారులు మాట్లాడుతూ క్యాడెట్లలో మానసిక వికాసం కొరకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి వారిలో నూతనోత్సాహాన్ని నింపామన్నారు. పలు పోటీలలో గెలుపొందిన ఎన్‌సీసీ కెడెట్లకు కల్నల్ సౌరబ్ ముఖర్జీ బహుమతులు ప్రదానం చేశారు. ఎన్‌సీసీ అధికారులు ఫస్ ఆఫీసర్ శేఖర్ కుమార్, లెఫ్టినెంట్ పి.సోమశేఖర్, సెకండ్ ఆఫీసర్ అనంత పాల్గొన్నారు.